రాగం :  తాళం :  గానం :
రచన : డా॥ తిరుమల శ్రీనివాసాచార్య  సంగీతం : కె. రామాచారి

# 66. హాయిగా

ప ॥ హాయిగా కలిసి ఉందామా తీయని కలలే కందామా
భువినే దివిగా మలిచే రసమయ నవగీతాలే విందామా ॥ హాయిగా ॥

చ ॥ 1 పల్లవిలాగా మన అనురాగం పల్లవించాలి
చరణాల్లాగా జీవితమంతా విరులు పూయాలి
వలపు సరసిలో కలహంసలమై పయనం సాగించాలి
కెటాల్లాగ మన కోరికలు ఆతీరాన్నే చేరాలి ॥ హాయిగా ॥

చ ॥ 2 ఇంద్రధనువులో రంగుల్లాగా నీలో ఒదిగి పోతాను
వీణియలోని నాదంలాగా నీలో దాగి పోతాను
పవనంలోని పరీమళంగా పరుగులు తీద్దామా
కవనంలోని పదములవోలె కాపురమె మనముందామా ॥ హాయిగా ॥